క్లుప్తంగా

భూ భారతి చట్టంతో రైతులకు మేలు



రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహసీల్దార్ లావణ్య

ఆత్మకూరు(ఎం) : భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరుగుతుందని తహసీల్దార్ వి. లావణ్య అన్నారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా సోమవారం మండలంలోని తుక్కాపురం, పారుపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈసందర్భంగా రైతుల నుంచి పిర్యాధులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ తహసీల్దార్ శ్రీనువాసరెడ్డి, డీటీ ఎండి షఫీయోద్దీన్, ఆర్ఐలు వై. మల్లిఖార్జున రావు, పాండు, సర్వేయర్ స్వప్న, సంతోష్, నవనీత, సంజీవ, వనం రమేష్ పాల్గొన్నారు.

చిరందాసు ధనుంజయకు సన్మానం



ధనుంజయను సన్మానిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

చౌటుప్పల్ : కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన దాదా సాహెబ్ పాల్కే పురస్కార గ్రహీత చిరందాసు ధనుంజయను సోమవారం పట్టణ కేంద్రంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేసన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో సామాజిక సేవలందిస్తానన్నారు. నేటి యువత మహనీయుల అడుగుజాడల్లో పయనించాలని పిలుపునిచ్చారు. అనంతరం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కటపు భాస్కర్, కోశాధికారిగా కొండూరు భాస్కర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు అయ్యాడపు ప్రతాపరెడ్డి, ప్రధానకార్యదర్శి తిరందాసు వెంకటేశం, ఉపాధ్యక్షుడు గర్దాసు నర్సింహ, తొర్పునూరి వెంకటేశం, దూడల రమేష్, కోశాధికారి తిరందాసు వేణు, కటకం ప్రశాంత్ , గర్దాసు భాస్కర్, జెల్ల వినోద్, మెగావత్ పరమేష్, రచ్చ వెంకటరమణ, వేముల భాగ్యలక్ష్మి, తిరందాసు నరహరి, చిట్టిప్రోలు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీకి మద్దతుగా పూజలు



ఆర్మీకి మద్దతుగా నినాదాలు చేస్తున్న బీజేపీ నాయకులు

రామన్నపేట : భారత ఆర్మీ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం త్రివర్ణ పతాకంతో నినాదాలు చేశారు. వీరమరణం పొందిన సైనికుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో దళితమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వనం అంజయ్య, మండల అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి, అక్కెనపల్లి సైదులు, కంభంపాటి శివరంజని, బట్టె రమేష్, శానగొండ మల్లికార్జున్, మద్దెపురి ఐలయ్య, జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, రేపాక లింగస్వామి, గనెన బోయిన మధు, దావనూరి అజయ్, స్వామి, బొడ్డుపల్లి సైదులు, నోముల శ్రీను, నరేష్, బోయపల్లి ప్రవీన్, బాత్క నరేష్, పెండెం శ్రీను, నల్లబోతు మధు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే జగ్గా రెడ్డి దిష్టిబొమ్మ దహనం



మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈటల రాజేందర్‌పై జగ్గారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్‌గుప్తా, నాయకులు వారాల నర్సిరెడ్డి, మేడి కోటేష్, జనగాం నర్సింహ్మాచారి, ఎండి మహమూద్, రత్నపురం శ్రీశైలం, కృష్ణాచారి, సదానందం, నరాల రాజు, నరేష్, ప్రవీణ్‌రెడ్డి సాయికిరణ్ పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌లో వసతులు కరువు

- ఎర్త్‌కు అందించేందుకు నీటి సౌకర్యం కూడా లేదు
- ప్రహరీ లేకపోవడంతో మూగజీవాలకు పొంచి ఉన్న ప్రమాదం

సంస్థాన్ నారాయణపురం: విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కనీస సౌకర్యాలు లేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. సంస్థాన్ నారాయణపురం మండలంలో ఆరు విద్యుత్ స్టేషన్లు ఉండగా అందులో సంస్థాన్ నారాయణపురం, జనగాం, సర్వేల్ పాత సబ్ స్టేషన్‌లు. మరో మూడు సబ్‌స్టేషన్ నూతనంగా ఏర్పాటు చేశారు. సంస్థాన్ నారాయణపురం, సర్వేల్, జనగాం సబ్‌స్టేషన్‌లో ఎర్త్‌కు అందించడానికి నీటి సౌకర్యం కూడా లేదు. అంతేకాకుండా సబ్‌ స్టేషన్ చుట్టూ ప్రహరీలు లేవు. మూగజీవాలు వస్తే ప్రమాదం పొంచి అవకాశం ఉంది. విద్యుత్ ఫీడర్‌లు మార్చడానికి కొన్ని స్టేషన్లలో ఎర్త్ కర్రలు కూడా లేని పరిస్థితి నెలకొంది.



ప్రహరీ లేని విద్యుత్ సబ్‌స్టేషన్

వసతులు కల్పించాలి



విద్యుత్ సబ్‌స్టేషన్ చుట్టూ ప్రహరీ లేకపోవడంతో మూగ జీవాలు వస్తున్నాయి. వాటికి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. నీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. తాగు నీటితో పాటు ఎర్తింగ్ అందించడానికి నీటి సౌకర్యం కల్పించాలి.

– దుబ్బాక స్వామి, సబ్‌స్టేషన్, ఆపరేటర్

ప్రమాదకరంగా బ్రిడ్జి





బ్రిడ్జిపై గుంతలు ఏర్పడి తేలిన ఇనుప చువ్వలు

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణం నుంచి జగదేవ్‌పూర్ వెళ్లే మార్గంలో గల రైల్వే బ్రిడ్జి ప్రమాదకరంగా ఉంది. నిత్యం వందలాది వాహనాలు బ్రిడ్జిపై నుంచి రాకపోకలు సాగించే ఈ బ్రిడ్జిపై పలుచోట్ల గుంతలు పడడంతో పాటు ఇనుప చువ్వలు తేలాయి. దీంతో వాహనాదారులు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతు పనులు చే పట్టాలని వాహనాదారులు కోరుతున్నారు.

మహా శివుడికి అభిషేకాలు

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో సోమవారం ఆధ్యాత్మిక పర్వాలు కొనసాగాయి. కొండపైన అనుబంధ ఆలయమైన శ్రీపర్వత వర్ధిని సమేతా రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో రుద్రాభిషేకం, బిల్వా అర్చన పూజలు విశేషంగా నిర్వహించారు. మహా శివుడికి ఇష్టమైన రోజు కావడంతో అభిషేక పూజలను విశేషంగా చేపట్టారు. ఆయా పూజల్లో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకోగా, పూజారులు శ్రీస్వామి వారి ఆశీస్సులు అందజేశారు.

ప్రొఫెసర్‌గా పదోన్నతి



విజయ్ కుమార్

ఆలేరురూరల్ : మండలంలోని శర్బనాపురం గ్రామానికి చెందిన డాక్టర్ కందుల విజయ్‌కుమార్‌కు ప్రొఫెసర్‌గా పదోన్నతి లభించింది. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజయ్‌కుమార్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వ కళాశాల విద్యా కమిషనర్ సోమవారం ఉత్తర్వులను జారీ చేశారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం

రామన్నపేట : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన బీరప్ప దేవాలయంలో సోమవారం బీరప్పస్వామి సమేత కామరాతి అమ్మవారి కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. కల్యాణానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశంను కల్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో పెద్దకుర్మ మోటె లక్ష్మన్, శెల్వోజీ ఈతాపుల రాజు, ఆలయ చైర్మన్ మోటె మల్లేష్ మాజీఎంపీటీసీలు గొరిగె నర్సింహ, గొరిగె బీరప్ప , మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీఎంపీపీ నీల దయాకర్, వివిధపార్టీల నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, పోచబోయిన మల్లేశం, రామిని రమేష్, గోదాసు పృథ్వీరాజ్, సాల్వేరు అశోక్, వేమవరపు సుధీర్‌బాబు, బద్దుల రమేష్, బత్తుల వెంకటేశం పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో

తుర్కపల్లి : మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల వెంకటాగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భక్తులు ఒడి బియ్యం పోశారు. శ్రీ రామ భక్త భజన మండలి, శ్రీ శివరామ కృష్ణ భజన మండలి వారిచే భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రథోత్సవం, స్వామి వారి ఊరేగింపు సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం తరుపున ఆలయ చైర్మన్ నర్సంహమూర్తి స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వేడుకలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య దంపతులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వంశ పారంపర్య పూజారి రమాకాంత్ శర్మ, దేవాలయ కమిటీ సభ్యులు కల్లూరి వాసుదేవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, వేముల దశరథ, కరుణకార్, చంద్రహాస్, కర్రె రాజ్ కుమార్, చిలువేరు రవి, నరసింహరెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, సతీష్ రెడ్డి, నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్, నరసింహరెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, బబ్బూరి రవీంద్ర నాథ్ గౌడ్, నాయకులు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, రాజయ్య, చెన్న కిష్టయ్య పాల్గొన్నారు.



అడ్డగూడూరు : సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



తుర్కపల్లి : భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకులు



గుండాల : కల్యాణ మహోత్సవంలో భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకులు



రామన్నపేట : బీరప్ప ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కోదండరామ స్వామి ఆలయంలో..

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని కోదండరామ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ సీతారామస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు కొండపాక నర్సిహాచార్యులు, ఆరుట్ల వేణు గోపాలచార్యుల, కాటూరి వెంకటచార్యులు, సీతారామ శర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ నారబోయిన వెంకటేశం, బాలరాజు, వెంకన్న, నాగరాజు, కమిటీ సభ్యులు సోమిరెడ్డి మాదవ రెడ్డి, సుత్తోజు అనంతచారి, తుప్పతి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామి ఆలయంలో ..

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణ మహోత్సవ వేడుకలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆలయ బ్రహ్మోత్సవాలు

భువనగిరి: మండలంలోని బొల్లెపల్లి గ్రామంలోని మల్లిఖార్జున స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం కొనసాగాయి. వేడుకలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, సదానందగౌడ్, శ్రీనివాస్, నర్సింహ, చంద్రశేఖర్,మల్లేశం, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట అభివృద్ధికి కృషి చేస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రశాంత్‌నగర్, చెక్‌పోస్టు ఏరియా, లోటస్ టెంపుల్ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానన్నారు. లోటస్ టెంపుల్‌కు వెళ్లె దారిలో రోడ్డు మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్అండ్ బీ ఈఈని ఆదేశించారు. అనంతరం గాంధీనగర్ నుంచి యాదగిరిపల్లి వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు భిక్షపతి, భరత్‌గౌడ్, ఎరుకల హేమేందర్‌గౌడ్, కాటబత్తిని ఆంజనేయులు, రాంచందర్, గుడ్ల నరేష్, బొజ్జ సాంబేష్ తదితరులు ఉన్నారు.



సీసీరోడ్డు పరిశీలిస్తున్న విప్ బీర్ల అయిలయ్య

ప్రతిఒక్కరూ దేశ భవిష్యత్‌కు పాటుపడాలి

భువనగిరి : దేశ భవిష్యత్ కోసం అందరూ ఆలోచించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని హన్మాపురం గ్రామ పరిధిలోని వన ప్రస్థానంలో మాజీ డీఎస్పీ నళిని ఆధ్వర్యంలో సూక్త సహిత సామూహిక యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు . పీఓకేను భారత్‌కు అప్పగించడంతో పాటు ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, నాయకులు గూడూరు సర్వోత్తమ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, నాయకులు దోనకొండ సత్యనారాయణ, కొంగరి లక్ష్మణ్, వైజయంతి, ఎండి మహమూద్, కోల్లోజు సతీష్, ఆశ్రమ నిర్వాహకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.



యజ్ఞంలో పాల్గొన్న గూడూరు నారాయణరెడ్డి, మాజీ డీఎస్పీ నళిని

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

భూదాన్‌పోచంపల్లి : దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16, 17వ తేదీల్లో చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడికి సంబంధించిన కరపత్రాన్ని సోమవారం వికలాంగుల జాతీయ వేదిక మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు అంత్యోదయకార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు. యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంపైకి దివ్యాంగుల ఆటోలు, వాహనాలను అనుమతించాలన్నారు. ప్రత్యేక దర్శనానికి అనుమతి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక డివిజన్ అధ్యక్షుడు ఏర్పుల శివయ్య, మండల అధ్యక్షుడు ముదిగొండ రాములు, నాయకులు మంచాల మధు, దుబ్బాక జగన్, భిక్షపతి, శేఖర్, పద్మారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ధాన్యం కాంటా వేసిన వెంటనే రసీదు ఇవ్వాలి

రాజాపేట : ధాన్యం కాంటా వేసిన వెంటనే రైతులకు రసీదు ఇవ్వాలని ఏఓ పద్మజ అన్నారు. మండలంలోని బొందుగుల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు రాజ్యం సత్యనారాయణ నుంచి వెయిటింగ్ చార్జ్ పేరుతో లాడీ డ్రైవర్ డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలపై సోమవారం విచారణ జరిపారు. రైతు వద్ద నుంచిలారీ డ్రైవర్ కొలిపాక బాలనర్సయ్య వసూలు చేసిన రూ. 1500 రీకవరీ చేసి రైతు రాజ్యం సత్యనారాయణకు అందజేశారు. లాడీ డ్రైవర్‌పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆమె వెంటఏఈఓ ఆంజనేయులు, పీఏసీఎస్ సిబ్బంది రఘుపాల్, యాదగిరి, సీపీఐ మండల కార్యదర్శి లింగం ఉన్నారు.

టీబీ నిర్మూలనే ధ్యేయం



టీబీ పరీక్షలు చేస్తున్న వైద్యులు

యాదగిరిగుట్ట : టీబీ నిర్మూలనే ధ్యేయమని టీబీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సాయి శోభ అన్నారు. పట్టణ పరిధిలోని యాదగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీవై – టీబీ (ట్యూబర్ కులోసిస్) పరీక్ష కేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీవై – టీబీ పరీక్షల ద్వారా టీబీ వ్యాధిని తొందరగా, ఖచ్చితంగా గుర్తించవొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ విలియమ్ కేవీ, డాక్టర్ పావని, జిల్లా టీబీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నృసింహ మాలధారణ దీక్ష విరమణ



ఇరుముడితో వెళ్తున్న నృసింహ మాలధారులు

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి జయంతిని పురస్కరించుకుని 41 రోజులు మాలధారణ చేసిన భక్తులు సోమవారం ఉదయం శ్రీస్వామి మాలధారణ విరమణ చేశారు. ఉదయం గిరి ప్రదక్షిణ నిర్వహించి అనంతరం కొండపైన శ్రీస్వామిని దర్శించుకుని మాలలను తీశారు. మాలాధారణ భక్తులకు ఆలయాధికారులు ప్రత్యేక దర్శనం కల్పించారు.

వైభవంగా ఎరుకల నాంచారమ్మ జాతర



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎరుకల సంఘం నాయకులు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఎరుకల నాంచారమ్మ జాతర సోమవారం వైభవంగా జరిగింది. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం, పూజలు, యజ్ఞం నిర్వహించారు. అనంతరం ఎరుకల నాంచారమ్మ, సొడయ్య కల్యాణాన్ని నిర్వహించారు. సాయంత్రం డప్పువాయిద్యాలు, కళాకారుల నృత్య ప్రదర్శనతో మహిళలు బోనాలను ఎత్తుకుని వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ, తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,మాజీ ఎంపీ, టీపీసీసీ ప్రచార కమిటీచైర్మన్ మధుయాష్కిగౌడ్, ఏపీ ఎమ్మెల్సీ(వైఎస్సార్‌సీపీ) కుంభ రవిబాబు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎరుకల సంఘం అధ్యక్షుడు కుతాడి కుమార్, కుతాడి రాములు, జిల్లా అధ్యక్షుడు కుతాడి భాస్కర్, బుడ్డ సత్యనారాయణ, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఎంపీడీఓ భాస్కర్, ఎంపీఓ మాజీద్ , మాజీ సర్పంచ్ అందెల హరీష్, మాజీ ఎంపీటీసీ బందారపు సుమలత లక్ష్మణ్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పడాల సతీష్‌చారి, అనంతుల వీరారెడ్డి, కుతాడి మహేశ్, శ్యామల, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, తడక వెంకటేశం, కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూధన్‌రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, పక్కీరు మల్లారెడ్డి, గునిగంటి రమేశ్, తోట శ్రీనివాస్, గొడిసెల భూషణ్, బీరెడ్డి సందీప్‌రెడ్డి, తోట బాబు, సదానందం పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పల్లెపహాడ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ వి. లావణ్య, మార్కెటింగ్ కో ఆర్డినేటర్ శ్యామ్‌సుందర్ పరిశీలించారు. బస్తా 40.600కిలోల తూకం వేయాల్సి ఉండగా 41.200 తూకం వేస్తున్నారని పలువురు రైతులు వాపోయారు. డీసీఓ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్ శిరీషను తొలగించారు. వారి వెంట ఆర్ఐ వై. మల్లిఖార్జునరావు రైతులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రామన్నపేట మండల న్యాయ సేవా అధికార సంస్థ జిల్లా పారా లీగల్ ప్రతినిధులు కురుమేటి యాదయ్య, ఇటికాల లింగయ్య, ఏఓ వడ్డేమాన్ కీర్తి పరిశీలించారు. వారి వెంట ఏఈఓ ముప్పిడి అశోక్, విలేజ్ ఆర్గనైజర్ ప్రతినిధులు లక్ష్మి, రైతులు నోముల మల్లేష్, అండెం ప్రతాప్‌రెడ్డి, మేడబోయిన యాదమ్మ, కప్పల రేణుక తదితరులు పాల్గొన్నారు.

శాంతి చర్చలు జరపాలి

ఆలేరురూరల్ : మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కోమటిరెడ్డి అనంతరెడ్డి అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో సీపీఐ(ఎంఎల్), ఎస్‌డీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆపరేషన్ కగార్‌ను పూర్తిగా నిలిపివేయాలన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పంగ రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదివాసి హక్కుల సంఘీబావ వేదిక కన్వీనర్ బట్టు రామచంద్రయ్య, చంద్రమౌళి, ఐఎఫ్‌టీయు రాష్ట్ర నాయకులు పంగ ఆంజయ్య, పీఓడబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ వరలక్ష్మి, కాశపాక మహేష్, పూల నగయ్య, కిష్టయ్య, కుర్షిద్‌పాషా, మలేషం, సలీం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రొడ్డ అంజయ్యకు నివాళి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రంగారెడ్డి స్మారక భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు రొడ్డ అంజయ్య వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ.జహంగీర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, నాయకులు బట్టుపల్లి అనురాధ, బూరుగు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, ఎండి.పాష, గోశిక కరుణాకర్, రాచకొండ రాములమ్మ, సిరిపంగి స్వామి, బొజ్జ బాలయ్య, ముత్యాలు, గుంటోజు శ్రీనివాసచారి, అంజయ్య, కుమార్, రామచంద్రారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, అంతటి అశోక్ పాల్గొన్నారు.

బైక్‌పై విరిగిపడిన చెట్టు

అడ్డగూడూరు : ద్విచక్ర వాహనంపై చెట్టు విరిగిపడిన ఘటన అడ్డగూడూరు – పాటిమట్ల ప్రధాన రోడ్డుపై మంగమ్మగూడెం సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. అడ్డగూడూరు మండలం డి.రేపాకకు చెందిన రైతు తన వ్యవసాయ భూమిని చదును చేస్తున్నాడు. ఈ క్రమంలో భూమి గెట్టుపై ఉన్న కంప చెట్లకు నిప్పంటించి ఇంటికి వెళ్లాడు. మంటలు వ్యాపించి పక్కనే ఉన్న వేప చెట్టుకు అంటుకున్నాయి. చెట్టు మొదలు పూర్తిగా దగ్ధమై అదే సమయంలో అడ్డగూడూరు – పాటిమట్ల రోడ్డుపై నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న బైక్‌పై పడింది. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న మంగమ్మగూడెంకు చెందిన గోసుల వీరయ్య,ఉప్పలమ్మ చెట్టు కొమ్మల మధ్య చిక్కుకుపోయారు. అడ్డగూడూరు నుంచి నల్లగొండ వెళ్తున్న తహసీల్దార్ శేషగిరిరావు గమనించి మరికొందరితో కలిసి చెట్టును తొలగించి వారిని కాపాడారు. వీరయ్య, ఉప్పలమ్మకు ప్రాణాపాయం తప్పడంతో ఊపిరిపీల్చుకున్నారు.

చెక్కు అందజేత

వలిగొండ : మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన షేక్ రహీంకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.30వేల చెక్కును సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి సత్తిరెడ్డి, పబ్బు ఎల్లయ్య, మచ్చ వైకుంఠం, యాస అంజిరెడ్డి, మల్లేశం, పాపయ్య, నరేందర్ చారి, మహేష్, ఐలయ్య పాల్గొన్నారు.

వీఓఏ సంధ్యను విధుల్లోకి తీసుకోవాలి



మహిళా సమాఖ్య భవనం ఎదుట నిరసన తెలుపుతున్న వీఓఏలు

యాదగిరిగుట్ట రూరల్ : అకారణంగా విధుల్లో నుంచి తొలగించిన మండలంలోని కాచారం గ్రామంలోని వీఓఏ సంధ్యను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండల వీఓఏలు సోమవారం మహిళా సమాఖ్య భవనం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గా వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు అనురాధ మాట్లాడుతూ.. కాచారం గ్రామంలో విధుల నిర్వహిస్తున్న వీవోఏ సంధ్యపై కక్ష్యపూరితంగా కొందరు వ్యక్తులు, ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఎటువంటి తప్పు చేయకున్న అధికార అండదండలతో సంధ్యను విధుల్లో నుంచి తొలగించడం అన్యాయం అన్నారు. అనంతరం ఏపీఎం సుధాకర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కొన్ని కారణాల వల్ల తప్పని పరిస్థితుల్లో సంధ్యను విధుల నుంచి తొలగించాల్సి వచ్చిందని ఏపీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

అడ్డగూడూరు : ఈ నెల 20న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీఐటీయూ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు బుర్ర అనిల్, కార్మిక సంఘాల నాయకులు బాలెంల మల్లయ్య , బాలెంల పరుశరాములు, దప్పు యాదగిరి, పసల ఆరోగ్యం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంపచెట్లు తొలగించాలి

వలిగొండ : రోడ్డు మూలమలుపుల వద్ద పెరిగిన కంపచెట్లను తొలగించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో సంగెం నుంచి పోచంపల్లికి వెళ్లే మార్గంలో గల మూలమలుపు వద్ద పెరిగిన చెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డకు అడ్డంగా చెట్లు పెరగడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భీమనబోయిన జంగయ్య, ఏనుగు సాయి రెడ్డి, పన్నాల పాండు రెడ్డి, చేగురి నరసింహ పాల్గొన్నారు.

వేతనాలు ఇవ్వాలని వినతి

భువనగిరిటౌన్ : జిల్లాలోని వివిధ మండలాల నుంచి కలెక్టర్ కార్యాలయంలోని ఎస్‌డీసీ యూనిట్‌కు బదిలీపై వచ్చిన వారికి వేతనాలు చెల్లించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో పలువురు నాయబ్ తహసీల్దార్లు వినతి పత్రం అందజేశారు . వినతిపత్రం అందజేసినవారిలో నాయబ్ తహసీల్దార్లు సురేష్, శివగణేష్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్ నిలిపివేయాలి

పట్టణంలోని మీనానగర్‌లో ఉన్న సర్వే నెంబర్ 963లో ఫీర్ల ఇనాం భూమి రిజిస్ట్రేషన్‌ను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ జిల్లా వక్ఫ్ కమిటీ మాజీ సభ్యుడు మహ్మద్ షరీఫ్ సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు.